# సాహిత్య తరంగిణి

## (తెలుగు పరిశోధన పత్రిక)

**ISSN: 3048-5908 Impact Factor:3.63(SJIF)**

**A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-1, April, 2024, pp.34-37**


# స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో పత్రికల ప్రభావం


**సుజాత అజ్మీర**

తెలుగు సహాయక ఆచార్యులు

ప్రభుత్వ సిటీ కళాశాల, హైదరాబాద్



**పరిచయం:** ఆధునిక కాలంలో పత్రికలు శక్తివంతమైన సమాచార ఉపకరణంగా రూపు దాల్చాయి. అన్ని జీవన రంగాలను అవి ప్రభావితం చేస్తున్నాయి. ఆధునిక చరిత్రలో పత్రికల ద్వారా ప్రయోజనం పొందని ఒక్క ఉద్యమం కూడా లేదు. తెల్ల దొరల పాలనకు వ్యతిరేకంగా ప్రజలను జాగృతం చేయటంలో వారిలో జాతీయ స్ఫూర్తిని రేకెత్తించడంలో పత్రికలు ముఖ్యపాత్ర పోషించాయి. ప్రజలను చైతన్యపరచటంలో ప్రజాభిప్రాయాన్ని సేకరించడంలో భారతీయ పత్రికలు విశేషమైన కృషి చేశాయి. స్వాతంత్రోద్యమ కాలంలో భారతీయ పత్రికలు దేశానికి సేవ చేయాలనే ఒకే లక్ష్యంతో మునగడ సాగించాయి. దేశాభిమాన స్ఫూర్తి జాతివాద పత్రికలను ముందుకు నడిపించింది. జర్నలిజం అనేది కేవలం వృత్తి కాదు భారతమాత బానిస సంకెళ్ల శృంఖలాలను చేదించే పరమ పవిత్ర కర్తవ్యంగా ఆనాడు పత్రికలు భావించాయి.


**జాతీయోద్యమ కాలంలో పత్రికలు:** స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో భాషా పత్రికల ఆవిర్భావం నూతన విధానానికి బీజం వేసింది. స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో 1905 సంవత్సరం తరువాత పత్రికలు చురుకైన పాత్రను పోషించాయి. ఆ రోజుల్లో ఏకైక దినపత్రిక అయిన కాశీనాధుని నాగేశ్వరరావు ఆంధ్ర పత్రిక, ముట్నూరి కృష్ణారావు కృష్ణా పత్రిక, గాడిచర్ల హరిసర్వోత్తమరావు నేతృత్వంలోని స్వరాజ్, శ్రీమతి అనిబిసెంట్ న్యూ ఇండియా. వంటి మొదలైన పత్రికలు స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలు పాలుపంచుకోవడానికి పత్రికలు ప్రేరణగా నిలిచాయి.

1905 తరువాత వందేమాతరం ఉద్యమం, హోమ్ రూల్ ఉద్యమం, సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం వంటి జాతీయ ఉద్యమాలు జరిగాయి. ఈ ఉద్యమాలకు ఊపిరి పోసి

ISSN: 3048-5908 Impact Factor:3.63(SJIF)
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-1, April, 2024, pp.34-37

జాతీయ భావాలను, బ్రిటిష్ వారి పాలన దుష్ప్రభావాలను భారతి పత్రికలు ధైర్యంగా చాటి చెప్పాయి. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో గాంధీజీ అతని అనుచరులందరినీ బ్రిటిష్ వారు అరెస్టు చేసి నిర్బంధించగా గాంధీజీ చేత ప్రేరేపించబడి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఉష మెహతా అనే ఆవిడ ఆలిండియా కాంగ్రెస్ రహస్య రేడియో కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్య పరచడంలో, జాతీయ స్ఫూర్తి నింపడంలో ఎంతో క్రియాశీలక పాత్ర పోషించింది.

**విప్లవ ఉద్యమ కాలంలో పత్రికలు:** స్వాతంత్రోద్యమ కాలంలో విప్లవ పత్రికలు ఆవిర్భవించాయి. సత్యం, అహింసయుత, పోరాట పంథాపై విసిగిపోయిన కొందరు ప్రత్యక్ష పోరాట పంథాపైపు మొగ్గు చూపారు. సృజన, జై భారత్, రెడ్, జన్మభూమి, అరుణతార, విమోచన, ప్రజాబంధు, పిలుపు, ప్రభంజనం. వంటి మొదలైన పత్రికలను విప్లవ పత్రికలుగా పేర్కొనవచ్చు. విప్లవోద్యమాన్ని సమర్థిస్తూ, విప్లవోద్యమ చరిత్రను ప్రతిఫలిస్తూ, విప్లవ భావాలను ప్రచారం చేస్తూ రాసే విప్లవ సాహిత్యాన్ని కవిత్వాన్ని ఈ పత్రికలు ప్రచారం చేశాయి.

**సృజన:** జడ్చర్ల నుంచి త్రైమాసిక పత్రికగా ప్రారంభమైంది. అంపశయ్య నవీన్, విప్లవ కవి వరవరరావు, నరసింహారెడ్డి తదితరులు ఆధునిక సాహిత్య వేదికగా 1965 లో దీనిని ఏర్పాటు చేశారు. తొలి సంచికకు కాళోజి నారాయణరావు సంపాదకుడిగా వ్యవహరించారు.1970లో విప్లవ రచయిత సంఘం ఏర్పడిన తరువాత ఈ పత్రిక స్వభావంలో మార్పు వచ్చింది.

శ్రీకాకుళం రైతాంగ పోరాటంలో పాల్గొని చనిపోయిన చాగంటి భాస్కర్ స్మృత్యర్థం శివసాగర్ "నరుడో భాస్కరుడా" అనే గీతం రాసినాడు. "బర్రెంక సెట్టు క్రింద నరుడో భాస్కరుడా బందుకు పట్టివయ్య నరుడో భాస్కరుడా" విప్లవ కార్యకర్తలను ప్రోత్సహించడానికి శ్రీశ్రీ. క్రింది విధంగా ప్రేరణ కలిగించాడు.

"తెల్లవాడు నిన్ను నాడు భగత్ సింగ్ అన్నాడు , నల్లవాడు నువ్వు నేడు నక్సలైట్ అన్నాడు, ఎల్లవారు నిన్నురేవు వేగు చుక్క" అంటారు.

# సాహిత్య తరంగిణి

## (తెలుగు పరిశోధన పత్రిక)

**ISSN: 3048-5908 Impact Factor:3.63(SJIF)**

**A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-1, April, 2024, pp.34-37**


దేశ దౌర్భాగ్యాన్ని వివరిస్తూ వరవరరావు "ముచ్చన్నెల జెండాలో "థణగణ మన అధినాయక్ జయహే, భారత భాగ్య విధాత, భయహే , భయహే, భయ,భయ, భయ, భయహే" ఈ విధంగా విప్లవ కవులు తమ యొక్క రచనల ద్వారా సమాజంలో ఉన్న దురాగతాలను ఎండగడుతు సమాజాన్ని ప్రభావితం చేయడం జరిగింది.

**మహిళ పత్రికలు:**

ఆధునిక కాలంలో అన్ని పత్రికల్లోనూ మహిళ అంశాలు ప్రధానంగా చోటు చేసుకుంటున్నాయి. తొలి తరం నుంచి అనేక ప్రత్యేక మహిళా పత్రికలు వచ్చాయి. ప్రత్యేక మహిళా పత్రికల భావన సాంఘిక సంస్కరణలో భాగమైన అంశంగా గుర్తించవచ్చు.

"మహిళల కోసం పత్రికలంటూ ప్రత్యేకంగా ఆవిర్భవించక ముందు మహిళలకు సంబంధించిన వ్యాసాలను కథలను కొన్ని పత్రికలు ప్రచురించాయి 1848లో మచిలీపట్నం నుంచి ఆరంభమైన హితవాది పత్రిక స్త్రీల స్థితిగతులను తెలుపుతూ వారి అభ్యున్నతి పనికి వచ్చే కథలను ప్రచురించింది"(నామాల విశేశ్వరరావు. తెలుగు పత్రిక చరిత్ర 2 పుట 29,30)

ఆధునిక కాలంలో ప్రగతిశీలతత్వంతో, సామ్యవాద, విప్ల పత్రికలు ఎన్నో ఆవిర్భవించి కొనసాగుతున్నాయి. ఈ ప్రభావంతోనే ప్రధాన స్రవంతి పత్రికలు మహిళలకు సముచిత స్థానం కల్పించాలని గ్రహించవచ్చు.

**సతీహిత బోధిని:** రాజమండ్రి కేంద్రంగా 1833లో కందుకూరి వీరేశలింగం పంతులు ఈ పత్రిక ప్రారంభించారు 1866లో ఆర్థిక కారణాలతో ఈ పత్రిక ఆగిపోయింది.1888లో పున ప్రారంభం అయింది.

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

ISSN: 3048-5908 Impact Factor:3.63(SJIF)

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-1, April, 2024, pp.34-37

**తెలుగు జనానా:** స్త్రీ విద్య వ్యాప్తి లక్ష్యంతో 1893లో మల్లాది వెంకటరత్నం తెలుగు జనానా పత్రిక ప్రారంభించారు. దీనిని ఏడాది కాలంగా వెంకట శివుడు నిర్వహించారు. ఈ పత్రిక రాజమండ్రి కేంద్రంగా వెలువడేది. 1904 నుంచి కందుకూరి వీరేశలింగం తెలుగు జనానా యాజమాన్యంలో చేరారు. తెలుగు జనానా తో పాటు సతీహితబోధిని కలిసి రెండు ప్రచురించేవారు. మహిళ పత్రిక చరిత్ర లో తెలుగు జానానా గొప్పదిగా పేర్కొనవచ్చు. ఇంకా హిందూసుందరి,వివేకవతి, సౌందర్య వల్లి, గృహలక్ష్మి, ఆంధ్రమహిళ, భారతి వంటి ఎన్నో పత్రికలు స్త్రీల యొక్క ఆర్థిక, విద్య ,రాజకీయ మరియు సమాన హక్కుల గురించి కృషి చేసినాయి.

**ముగింపు:** తమ యథార్థ వాస్తవిక సత్యాల ద్వారా సమాజాన్ని జాతిని జాగృతం చేయటంలో పత్రికలు ఎంతగానో కృషి చేస్తున్నాయి. ఉద్యమాల కాలంలోనే కాక ఇవి నేటి తరంలో కూడా శాస్త్ర సాంకేతిక, విద్య, వైజ్ఞానిక, భాషా సాహిత్య అంశాలను సమగ్రమైన విశ్లేషణతో సులభతరంగా ప్రజలకు అందించడంలో వాటి పాత్రను పోషిస్తున్నాయి.

**ఉపయుక్త గ్రంథాలు:**

1. తెలుగు జర్నలిజం అవతరణ వికాసం (డా. వి.లక్ష్మణ రెడ్డి)
2. తెలుగు జర్నలిజం చరిత్ర vol ii (నామాల విశేశ్వర రావు)
3. తెలుగు పత్రికలు తీరు తెన్నులు (డా. జి యస్. వరదాచారి)
4. తెలుగు పత్రికారంగం నిన్న నేడు రేపు (రచన జర్నలిజం కళాశాల)